శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అక్షయ్‌ని అభినందించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** లిటిల్ ఏంజెల్స్ విద్యార్ధి చాట్ల అక్షయ్ మహాదేవ్ జాతీయ స్థాయిలో సత్తా చాటారు. 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2024లో జరిగిన ఆర్చరీ విభాగంలో అద్భుత ప్రతిభ చూపించి మూడు పతకాలను గెలుచుకున్నారు. శనివారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో అక్షయ్‌ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అభినందించారు. విద్యార్ది కృషి, శిక్షణ, పట్టుదల ఈ విజయానికి మూలకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. కరస్పాండెంట్ చాట్ల నరసింహారావు కూడా విద్యార్ధినిని ప్రత్యేకంగా అభినందించారు.

## తీర ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి

### లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జోరు వానలో కొనసాగిన ఎమ్మెల్యే పర్యటన



**కందుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం రామాయపట్నం తీర ప్రాంతంలో శనివారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. తుఫాన్ దృష్ట్యా రామాయపట్నం వద్ద సముద్రం అలలు తీవ్రతకు కోతకు గురైన సముద్ర ప్రాంతాన్ని అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. నైరుతి బంగాళఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ సందర్భంగా రామాయపట్నం ప్రాంతాల్లో పర్యటించి తుఫాన్ ప్రభావం వలన తీవ్ర గాలులు పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన దృష్ట్యా పశువుల కాపరులు పొలాల్లో పని చేసే రైతులు జాగ్రత్తగా ఉండాలని జాలర్లు వేటకు వెళ్లరాదని సూచించారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు బయటకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు గ్రామ సచివాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమైన చోట సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు సిద్దంగా ఉండాలని సచివాలయ ఉద్యోగులకు కూటమి నేతలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త** నెల్లూరు కోటమిట్ట షాదీ మంజిల్‌లో వైఎస్ఆర్సిపి నాయకులు అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవడంతో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి కోలుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి కొల్కొన్న వెంటనే పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడంవారి సేవా గుణానికి నిదర్శమని తెలిపారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం అబ్దుల్ మస్తాన్‌కి కలగాలని ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ కరిముల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని,వై సీపీ నాయకులు షేక్ సిద్దిక్, షేక్ మీరా మొహిద్దీన్, షేక్ మున్వర్, అతహార్ భాయ్, షేక్ యస్దానీ,తదితరులు పాల్గొన్నారు.

## సీడాప్ స్కిల్ కాలేజీ, సందర్శించిన డిఆర్డిఏ పిడి



**నెల్లూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు సొసైటి ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ, నాగరాజ కుమారి నెల్లూరు వి.ఆర్ మున్సిపల్ కాలేజీ ఆభరణము లో ఉన్న సీడాప్ స్కిల్ కాలేజీను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పీ డీ మాట్లడుతూ శిక్షణ యొక్క నాణ్యత గురించి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా మహిళల కుటుంబ, సామజిక, ఆర్ధిక భాద్యతల గురించి తెలియజేస్తూ జీవితంలో ముందుకు సాగాలి అని వచ్చే కష్ట సుఖాలను ధైర్యంగా ఎదురుకుంటు నైతిక విలువలను తెలుసుకొని మెలగాలని తెలియజేసారు. శారీరక వ్యాయామం, పోషకాహార విలువలను గురించి తెలుసుకొని అలవరుచుకోవాలని తెలియజేసారు. యువతులకు ఉచిత యూనిఫాంను అందించారు. వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. లింగ ఆధారిత హింస నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. హైమావతి, శిక్షణా సిబ్బంది యస్.నిరీక్షణ, కె.సౌజన్య, యం. ఉమామల్లికా, యం. తిరుపతి రావు పాల్గొన్నారు.

## నేడు ఘంటసాల 102వ జయంతోత్సవం

### మధుర సినీ సంగీత విభావరి
### ప్రముఖ ప్రఖ్యాత తబలిస్ట్ ఎం.శాంతి కుమార్ కు సన్మానం

**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 30,ప్రభాతవార్త:** ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం నగరంలోని రేబాల లక్ష్మీ నరసారెడ్డి పుర మందిరం(టౌన్ హాల్)లో ఘంటసాల వీరాభిమాని,ప్రముఖ గాయకులు నీలకంఠం శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా ప్రముఖ గాయని గాయకులైన సుశీల,జానకి,బాలసుబ్రహ్మణ్యం వంటి వారి ఆశీస్సులు పొంది గొప్ప కళాకారుడిగా,తబలిస్టుగా పేరు తెచ్చుకున్న ఎం.శాంతి కుమార్ ను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఘంటసాల అభిమానులు,సంగీత ప్రియులు,కళాకారులు, కళాభిమానులు, సింహపురి ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్30, ప్రభాత వార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 6050 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.5 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 1800, కండలేరు వరద కాలువకు2000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.417 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు

## ప్రతి పైసా ప్రజా అవసరాలకోసమే ఖర్చు చేస్తాము

### పన్నుల ద్వారా వచ్చే చెల్లింపు మొత్తం అభ్యర్ధికే
### అధికారుల సమీక్షలో మంత్రి నారాయణ వెల్లడి



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 30,ప్రభాతవార్త :** పన్నుల ద్వారా ప్రజలు చెల్లించే ప్రతి పైసాను తిరగి ప్రజల మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శనివారం సాయంత్రం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యకలాపాల పై కార్యాలయ ఆవరణలో మంత్రి నారాయణ,కమిషనర్ సూర్యతేజతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ వివిధ రూపాల్లో పన్నుల వసూలు కొరకు ప్రజలను ఇబ్బంది పెట్టరాదని,అభివృద్ధికి పన్నుల వసైళ్ల అవసరమనే విషయాన్ని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లోని ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే ప్రతి పైసాను తిరగి వారి మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామన్నారు.అప్పుడే అభివృద్ధి ఆస్కారం ఉంటుందని,నిజమైన ప్రజాసేవకి అర్థం ఇదేనన్నారు.అదే విధంగా లేఅవుట్లు,బిల్డింగ్ లకు మున్సిపల్ అనుమతుల నిబంధనలను సరళతరం చేస్తున్నామని, వాటిని కచ్చితంగా పాటించాలన్నారు.అలేగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెండింగ్లో ఉన్న బిల్డింగ్ అనుమతులను పరిష్కరించాలన్నారు. నెల్లూరు నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు.నగరంలోని అన్ని పార్కులను అందంగా తీర్చిదిద్దుతామని,ఇప్పటికే 37 పార్కులకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళిక అమలులో ఉందన్నారు.అలాగే నగర వీధుల్లో విచ్చలవిడిగా తిరిగే ఆవులను యజమానులు తీసుకెళ్లవలసిందిగా సూచిస్తూ, లేనిచో ప్రభుత్వమే ఇతర ప్రాంతాలకు తరలిస్తుందన్నారు. అలాగే చెత్తను శుద్ది చేసే వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ రాజమండ్రి తో పాటు నెల్లూరుకు మంజూరైందన్నారు. నగరంలో గుర్తించిన పాత్ హోల్స్ ను వర్షాలు తగ్గాక ఆధునికి టెక్నాలజీతో పూర్తి చేస్తామన్నారు.నగరంలో 90 సీసీ కెమరాలను ఏర్పాటు చేశామని,ఇంకా అవసరమైన 100 సీసీ కెమరాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థ లో టౌన్ ప్లానింగ్ కు సంబంధించి అనుమతి కొరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులతో నేరుగా సమావేశం నుండే మంత్రి మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు.ఈ సమావేశంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే బాబు ధ్యేయం : సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



**నెల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని, వారికి అధిక ప్రాధాన్యత ఇస్తారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ది శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరంలోని గోమతి నగర్‌లో నారాయణ క్యాంపు కార్యాలయంలో నగరంలోని డివిజన్ అధ్యక్షులతో సమావేశమయ్యారు. మొదట డివిజన్లలో జరుగుతున్న అభివృద్ది పనులపై ఆయన ఆరా తీశారు. డివిజన్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. నెల్లూరును స్మార్ట్ సిటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అధ్యక్షులతో చర్చించారు. ప్రజలే అడిగి మరీ సభ్యత్వాలు చేయించుకుంటున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు. సభ్యత్వాలు తీసుకోవడం ద్వారా కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాదవశాత్తు ఏమైన ప్రమాదం జరిగితే పార్టీ తరుపున భీమా వర్తిస్తుందని వెల్లడించారు. సభ్యత్వాల్లో స్పీడ్ పెంచాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, ముఖ్య నేతలు హాజరయ్యారు.

## తుఫాన్ ప్రభావం ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త** ఫెంగల్ తుపాన్ ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరు వారి క్యాంపు కార్యాలయం నుంచి భారీ వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రస్తుతం సోమశిలకు ఇన్ఫ్లో, ఔటఫ్లో సమానంగానే ఉన్నాయని, భారీ వర్షాలు కురుస్తున్నందున అన్నమయ్య జిల్లా నుంచి సోమశిల జలాశయానికి వరద ప్రవాహం పెరిగితే పరిస్థితిని బట్టి నీటి విడుదలకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పెన్నానది పరివాహక ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ అధికారులందరూ ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆత్మకూరు, కావలి, నెల్లూరు ఆర్డీవోలు సోమశిల ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సోమశిల నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తూ తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. సోమశిల ఎస్ఇ, ఈఈలు తమ సిబ్బందిని అందరిని అందుబాటులో ఉంచుకోవాలని, జలాశయంలో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కంట్రోలు రూమ్‌లు నెల్లూరు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంతో సమన్వయం చేసుకుని ప్రజలకు సహాయం అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు ఎక్కడైనా ముంపుకు గురైతే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. తీరప్రాంత గ్రామాలు, పెన్నాపరివాహక ప్రాంతాల పరిధిలోని అన్ని మండలాల్లో కంట్రోల్ రూంలు రాత్రిపూట కూడా పనిచేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఇప్పటివరకు తుపాను ప్రభావం వలన ఎలాంటి నష్టం వాటిల్లలేదని కలెక్టర్ చెప్పారు. ప్రజలు ఎవ్వరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ టెలికాన్ఫరెన్సులో



జాయింట్ కలెక్టర్ కెార్తిక్, జిల్లాస్థాయి అధికారులు, ఆర్డీవోలు, సోమశిల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలి

### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు ప్రచారం అధికారంలోకి రాగానే పచ్చిగా మాట తప్పిన చంద్రబాబు రావడంతోనే బాదుడే బాదుడు ఆరు నెలల్లోనే రెండుసార్లు విద్యుత్ ఛార్జీల మో తప్రజలపై మొత్తం రూ.15,486 కోట్ల ఛార్జీల భారం ప్రజల నడ్డి విరుస్తుందని మాజీమంత్రి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వైఎస్ జగన్ ఒప్పందాలతో లక్ష కోట్ల సంపద సృష్టి చంద్రబాబు పీపీఏల వల్ల రూ.87,500 కోట్లు ఆవిరి ఇప్పటికే దారుణంగా మండుతున్న నిత్యావసరాల ధరలు నిత్యవసరాల ధరల పెంపుతో సామాన్యుడి బతుకు భారం పడుతుందన్నారు. ఇప్పటికే ఒకసారి దీపావళి సందర్భంగా రూ.6,073 కోట్ల కరెంట్ ఛార్జీలు వడ్డించిన చంద్రబాబు మరోసారి రూ. 9,412 కోట్ల మేర ఛార్జీల పెంపునకు సిద్ధమయ్యారు. అలా ఈ ఆరు నెలల్లోనే రూ.15,486 కోట్ల భారాన్ని విద్యుత్ ఛార్జీల రూపంలో మోపుతున్నారు. దీని వల్ల ఒక్కో యూనిట్‌పై రూ.2.19 ఛార్జీ పెరుగుతోంది. బాబు ష్యూరిటీ బాదుడు గ్యారెంటీ ప్రజలను మోసం చేయాలనుకున్న ప్రతిసారీ చంద్రబాబు వైయస్సార్‌సీపీ మీద, జగన్ మీద నిందలు మోపుతున్నారు. నిజానికి రాష్ట్రం విద్యుత్ సంక్షోభంలో మునిగిపోవడానికి అసలు కారణం చంద్రబాబే. 2014-19 మధ్య కమీషన్ల కోసం ఆయన అవినీతికి పాల్పడుతూ చేసుకున్న ఒప్పందాలే రాష్ట్రాన్ని ముంచేశాయి. ప్రజలను మోసం చేయడంలో బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. ఐదేళ్ల కరెంట్ ఛార్జీలు పెంచను, ట్రూఅప్ ఛార్జీలు ఎత్తేస్తానని ఎన్నికల్లో చెప్పిన చంద్రబాబు.. విద్యుత్ రంగం మీద శ్వేతపత్రం విడుదల చేసిన సందర్భంలోనూ పచ్చి అబద్ధాలు మాట్లాడారు. తన మార్కు నయవంచనతో ప్రజలకిచ్చిన హామీలకు తూట్లు పొడిచి మోసం చేయడమే కాకుండా మరింత భారం మోపుతున్నాడు. అని అర్ధమైందిఅనరు. గాడి తప్పిన పాలనతో రాష్ట్ర ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మరోసారి విద్యుత్



ఛార్జీల మోత ఏ మాత్రం సరికాదు. కాబట్టి వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## జనసేన అవగాహన సదస్సులోపాల్గొనాలని జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

**నెల్లూరు,నవంబరు30 ప్రభాతవార్త-విద్య** సైబర్ నేరాలు,హనీ ట్రాప్ ల నుండి యువత ను కాపాడేందుకు , వారిలో చైతన్యం కలిగించేందుకు తమ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న అవగాహన సదస్సులో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి, కోర్ కమిటీ సభ్యులు గునుకుల కిషోర్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల కలెక్టర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జనవాణి కార్యక్రమంలో తమకు వచ్చిన ప్రజల ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లటం జరిగిందన్నారు. అలాగే సైబర్ నేరాలు, న్యూడ్‌కాల్స్,హనీ ట్రాప్‌లపై తమ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబరు మెదటి వారంలో అవగాహన సదసు ్లలు ఏర్పాటుచేయనున్నామని దీనిని కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేయటం జరిగిందన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, దీనిపై ప్రజలో తీవ్ర ఆందోళన ఉందన్నారు. అలాగే ఇటీవల హనీ ట్రాప్, న్యూడ్ కాల్స్ బెదిరింపులు ఎక్కువ అయిపోయాయని, అమాయకులైన యువకులే లక్ష్యంగా యాప్స్‌లో యువతులు వల వేసి వారిని ప్రేరేపించి బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. వీరి ఆగడాలు, బెదిరింపులు తట్టుకోలేక కొద్ది మంది యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలకు, యువతకు ఇటువంటి నేరాలపై అవగాహన కల్పిచేందుకు తాము ఈ సదస్సు ను ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. ఇందులో



జిల్లా ఏస్పీ కూడా పాల్గొంటారన్నారు. బాధితులు ఎవ్వరైనా ఉంటే దైర్యంగా పోలీసులకు ఫిర్యాధు చేయాలని అటువంటి వారి వివరాలు పోలీసులు గోప్యంగా ఉంచుతారని హామీఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌మాట్లాడుతు ఇటువంటి మోసాలకు పాల్పడిన వారు దైర్యంగా ముందుకు వచ్చిఫిర్యాధు చేయ్యాలని , వారి భద్రతో పాటూ న్యాయం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, యాసిన్, షేక్.షబ్బీర్, ఫిరోజ్, సయ్యద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా యస్.పి. జి. కృష్ణకాంత్

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఫెంగల్ తుఫాన్ నేపథ్యంలో జిల్లా పోలీసు సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో సహాయక చర్యల ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచి, పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఎస్పి జి కృష్ణ కాంత్ ఆదేశించారు. రెవిన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాల దృష్ట్యా ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది అందుబాటులో ఉండాలని, గ్రామీణ ప్రాంత పరిధిలో వంకలు, వాగులు ప్రవహించు, లోతట్టు ప్రాంతంలో నివసించు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నదులు, వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో సురక్షితంగా ఉండేలా రెవిన్యూ అధికారులతో కలిసి పోలీస్ సిబ్బంది సహాయక చర్యలలో నిమగ్నమైనట్లు తెలిపారు. గాలులు వీస్తున్న కారణంగా పాత ఇండ్లు, రేకుల షెడ్డులు, భోద ఇండ్లు మొదలగు వాటిని గుర్తించి అక్కడ నివసించే వారిని అప్రమత్తం చేసి వారికి కావలసిన కనీస సదుపాయాలను కల్పించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. 24 గంటలపాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, భారీ వర్షాలు, వరదల వలన ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ 112 కానీ పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9392903413నకు కానీ సమాచారం తెలపాలని సూచించారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**సైదాపురం, నవంబర్ 30, ప్రభాత వార్త :** సైదాపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేప్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మండల స్థాయి అధికారులు, పంచాయతీకి సంబంధించిన ప్రత్యేక ఇన్ఛార్జీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి లబ్దిదారులకు శనివారం పెన్షన్ల పంపి





ణీకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రమైనసైదాపురం సచివాల యం పరిధిలో ఎంపీడీఓ పురుషోత్తం శివకు మార్, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా పోతేగుంట గ్రామ సచివాలయం పరిధిలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమా వతి, గ్రామ సర్పంచ్ కుమ్మరిగుంట బుజ్జమ్మ, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో 96శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేశామని అన్నారు.

## చల్లా యానాదులకు సిఐ.యస్ఐల చొరవతో బోజనం



**రాపూరు, నవంబరు30ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని సాయిగిరిజన కాలనీలోని చల్లా యానాదులకు రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ విజయ కృష్ణ, ఎస్ఐ వెంకట రాజేష్ల దాతృత్వంతో శనివారం సాయంత్రం బోజనం ప్యాకెట్లు ఆందజేశారు. గత రెండు రోజులుగా వర్షాలు పడుతుండటంతో పనులు లేక పస్తులుంటున్న చల్లా యానాదుల దీన స్థితిని జనసేన నాయకురాలు కోండాపురం కస్తూరి,సిఐ.ఎస్ఐల దృష్టికి తీసుకువెల్లడంతో స్పందించిన వారు ఈ మేరకు చల్లా యానాదులకు బోజనం ఆందజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ టీడీపి ఆధ్యక్షుడు కోటి నాయుడు తదితరులున్నారు.

## ప్రజలను ఆదుకోవడం ముఖ్యమంత్రికే సాధ్యం



**కొడవలూరు(విడవలూరు), నవంబర్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో వర్షం లెక్క చేయకుండా ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నక్క రమణయ్య, కోవూరు వెంకీ పేర్కొన్నారు. మండల కేంద్రంలో పింఛన్లు పంపిణీ వేగవంతంగా చేయడం జరిగింది. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ముందుగానే పింఛన్లు పంపిణీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలకే సాధ్యమైంది అన్నారు. అనంతరం సచివాలయం సిబ్బందితో కలిసి హరిజనవాడ కాలనీలో పెన్షన్ల పంపిణీ చేయడంతో పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు.

## శాసనసభ్యునిపై బురదచల్లే ప్రయత్నం మానుకోండి



**ఉదయగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఇటీవల ఆనకట్టు ఆధునీకరణ పనుల గురించి వెల్లువెత్తిన వదంతులను నమ్మి శాసనసభ్యులు కాకర్ల సురేష్పై గిట్టని వ్యక్తులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాలు మానుకోవాలని, అదే విధంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈపరిణామాన్ని గుర్తించాలని లేపిపోని అవాస్తవాలను నమ్మవద్దని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి కోరారు. గత ప్రభుత్వంలో ఉదయగిరి ట్యాంక్ బండ్ ఆధునీకరణ పనులు మంజూరు అయ్యాయని, ఆ విషయం నియోజకవర్గ ప్రజలందరికి తెలుసని, ఈ పనుల పూర్వపరాలు గుర్తించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. నూతన కాంట్రాక్టర్కు పనులు అప్పగిస్తే అనుభవం లేకపోవడం వల్ల పనుల్లో జాప్యం జరగవచ్చని అందుకే పనులు తొందరగా పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే కాంక్షతో పాత కాంట్రాక్టర్కే పనులు అప్పగించారు తప్ప ఇందులో ఎలాంటి స్వార్ధం లేదని, అది ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీపై బురదజల్లే మిత్రులు కూడా గమనించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటుందని గత ప్రభుత్వం లాగా స్వార్ధం చూసుకుని పనులు మధ్యలో ఆపి మరొకరికి అప్పచెప్పదని ప్రజలకు మంచి జరగాలని కోరుకోవడమే తప్ప మిగతా ఆలోచన మన పార్టీకి కానీ, మన శాసనసభ్యులకు కూడా లేదని మన్నేట వెంకటరెడ్డి పేర్కొన్నారు. కొందరు పనిగట్టుకుని శాసనసభ్యులు కాకర్ల సురేష్పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని ఆయన హితవు పలికారు. ఈ ప్రాంతానికి మంచి చేద్దామన్న ఉద్దేశంతో మాత్రమే వచ్చారని అంతే కాని ఆయన స్థాయికి వీరు అనుకుంటున్న వదంతులు దిగజారుదు తనమే అవుతుందని గుర్తించాలని అన్నారు. ఈ విషయం రాజకీయాలకు అతీతంగా అందరూ గ్రహించాలని తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఇలాంటి వార్తలు పట్టించుకోవద్దని ఆయన తెలిపారు. వదంతులు ఊరికే రావని వాటిపై పార్టీ అధిష్టానం సమగ్ర విచారణ జరుగుతుందని ఈ వదంతుల్లో పార్టీకి సంబంధించిన వారైనా సరే ఉన్నారని రుజువైతే పార్టీ నుంచి బహిష్కరించేందుకు కూడా అధిష్టానం సిద్దమవుతుందని ఆయన హెచ్చరించారు .తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే కాకర్ల సురేష్ను శాసనసభ్యులుగా ఎన్నుకున్నారని రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని ఎలా తయారు చేయాలన్న విజన్ ఉన్న నాయకుడు మన శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని ఆయనకు మద్దతు ఇచ్చి సహకరించి మన ప్రాంతాన్ని బాగు చేసుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో పాటు అందరికి ఉందని ఈ విషయం గుర్తించాలని ఆయన కోరారు. పార్టీలోనే ఉంటూ పార్టీపై శాసనసభ్యులపై బురదజల్లే వారు ఎవరైనా సరే వదిలిపెట్టేది లేదని మరొకసారి హెచ్చరించారు.

## విద్యార్థులకు బాక్సులు అందజేత



**చేజర్ల నవంబర్ 30 ప్రభాతవార్త :** చేజర్ల మండలం తూర్పు కంభంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం బాక్సులు అందజేశారు. ఈ సందర్భ ంగా గ్రామానికి చెందిన బొట్ట సుబ్బుల య్య జ్ఞాపకార్ధంగా వారి కుమారులు వందమంది విద్యార్థులకు బాక్స్లు ఇవ్వడం జరిగింది. సుమారు వీటి విలువ 15 వేల రూపాయాలు వరకు ఉంటుంది ,ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ను కలిసిన మండల కన్వీనర్



**బిట్రగుంట,నవంబర్ 30,ప్రభాతవార్త:** వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధనరెడ్డి ని కావలి నియోజ కవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతా పకుమారరెడ్డి తో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్ శనివారం కలిశారు. మం డల పార్టీ పరిస్థితులతో పాటు ఇటీవల సోషల్ మీడియాలో పోస్టుల పై పార్టీ నేతల పై పెట్టిన కేసులు,సాగునీటి సం ఘాల ఎన్నికల ఓటర్ల జాబితాలో అవకతవకలు వంటి విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగా కాకాని గోవ ర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎక్కడ అధైర్యపడవద్దని ప్రభుత్వ వ్యతిరేక విధానాలు పై పోరాటాలు చేస్తూ ప్రజలందరికీ అండగా నిలవాలని సూచించారు.

## ఫెంగల్ తుఫాన్ పట్ల అంతా అప్రమత్తం

**బిట్రగుంట,నవంబర్ 30,ప్రభాతవార్త:** ఫెంగల్ తుఫాన్ నేపథ్యంలో తీర ప్రాంతాల్లో అప్రమత్తం చేసినట్లు తహసీల్దార్ సురేషకుమార్,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం లు తెలిపారు.తుఫాన్ తీరందాటగానే భారివర్షాలు కురిసేవకాశం ఉన్నందువల్ల లో తట్టు ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకొనట్లు వారు తెలిపారు.

## ఎడతెరపలేని వర్షం..... చలిగాలులు





**బుచ్చి నవంబర్ 30 ప్రభాతవార్త :** ఫంగల్ తుఫాన్ ప్రభావంతో మండలంలో ఎడతెరపలేని వర్షం కురుస్తోంది. దానికితోడు చలిగాలులు వీస్తుండడంతో జనజీవనం స్తంభించింది.రోడ్లన్ని జలమయమైయ్యాయి. నిరు పేదలు గత రెండు రోజుల నుండి పనులు లేక నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు సైతం అప్రమత్తం అయ్యారు. పెన్నానదిలోకి ఎవ్వరు దిగరాదంటు హెచ్చరికలు జారి చేస్తున్నారు. తుఫాన్ ఎప్పుడు తగ్గుతుందా అని ప్రజలు ఆశగా ఎదరు చూస్తున్నారు.

## విధి నిర్వహణలో చిత్తశుద్ధి చాటిన అంగన్వాడీ కార్యకర్త
## ఆస్పత్రికి వెళ్లి పించన్దారునికి పింఛన్ పంపిణీ



**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నా శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమం మాత్రం యథావిధిగా కొనసాగింది. గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు , ఆరోగ్య సిబ్బంది గొడుగులు వేసుకుని మరీ ఇంటింటికీ వెళ్లి పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న నెల్లూరు సుప్రియ కు ఆమె క్లస్టర్ లో పింఛన్ల పంపిణీ చేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ నేపథ్యంలో ఇదే గ్రామానికి చెందిన అట్ల రమణయ్య పింఛన్ దారుడు. ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సుప్రియ జోరు వానలో సైతం గొడుగు వేసుకొని ఆసుపత్రికి వెళ్లి లబ్ధిదారునికి.పింఛన్ అందజేశారు. దీంతో రమణయ్య కుటుంబ సభ్యులు సుప్రియను ఎంపీడీవో, ఇతర అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా కార్తీక శనివారం పూజలు



**కోవూరు, నవంబం 30 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక శనివారం పర్వదినం సందర్భ ంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరా మయ్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యే క అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరుగా పెన్షన్ల పంపిణీ



**విడవలూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలో జోరుగా పెన్షన్ల పంపిణీ జరిగింది. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సారధ్యంలో చౌక చర్ల మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజల కోసం పనిచేస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. అనంతరం సచివాలయం సిబ్బందితో పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చలంచర్ల కామేశ్వరమ్మ, సురేష్, ముద్దులూరు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో కబ్జాకు గురైన 120 ఎకరాల మాటేంటి..!
## కమీషనర్ని నిలదీసిన జనసేన నేత అళహరి..!!



**కావలి, నవంబర్30 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి ఏమైందని, ఎంతవరకు స్వాధీనం చేసుకు న్నారని జనసేన కావలినియోజకవర్గ ఇన్చార్జి అళహరి సుధాకర్ ప్రశ్నించారు. ఆయన జనసేన నేతలతో మున్సిపల్ కమీషనర్ ఛాంబర్కు వెళ్లి కబ్జాకు గురైన భూమి వివరాలు చెప్పాలని కమీషనర్ శ్రావణ్కుమార్ను నిలదీశారు. తమజనసేన పార్టీ ఆదేశాలమేరకు కావలిలో వైసిపి పాలనలో జరిగిన 120 ఎకరాల భూకబ్జాలు, అక్రమలేఅవుట్లు వివరాలివ్వాలని ఆయన కమీషనర్ను కోరారు. అయితే, ఈ వివరాలు ఆర్డీఓ దగ్గర ఉందని కమీషనర్ చెప్పడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించింది మున్సిపల్ కమీషనర్ కాబట్టి అందువల్ల ఆయనదగ్గరకు వెళ్లడం జరిగిందని సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో ఆర్డీఓను కలిసి భూకబ్జా, అక్రమలేఅవుట్ల వివరాలు తీసుకుని సమగ్ర నివేదికను తమ జనసేనపార్టీ అద్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్కు అందచేయడం జరుగుతుందని జనసేనపార్టీ కావలినియోజకవర్గ ఇన్చార్జి అళహరి సుధాకర్ తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి భూకబ్జాలపై ఉక్కుపాదం మోపుతామని ఎన్నికల్లో ఆయన చెప్పిన ప్రకారం పనిమొదలుపెట్టారన్నారు. 120 ఎకరాలకు సంబంధించి ప్రభుత్వభూమిని ఎంత స్వాధీనం చేసుకున్నారోఅన్న విషయాలపై జనసేన పోరాడుతుందన్నారు. ఆ భూమిని ప్రభుత్వానికి వచ్చేవరకు జనసేన పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోఆర్డినేటర్ బాలు, నియోజకవర్గ పొలిటికల్ కోఆర్డినేటర్ సుధీర్, అధికార ప్రతినిధి రిషికేష్, మస్తాన్, సాధుశ్రీధర్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ అందించిన ఎంపీడీవో శైలేంద్ర కుమార్



**నెల్లూరు రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త:** రూరల్ నియోజకవర్గంలోని 18 గ్రామ పంచాయతీల్లో శనివారం 30వ తేదీ ఒకటో తేదీ ఆదివారం కావడంతో 30వ తేదీ పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ మండలం ఎంపీడీవో శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ రూరల్ మండలంలోని 18 గ్రామపంచాయతీలో మొత్తం 5,931 పింఛన్లు ఉండగా 100 ఒక్కరోజులో పూర్తి చేసామని తెలిపారు. కాకుపల్లి, కలివెళ్లపాలెం, మాదరాజు గూడూరు, గ్రామపంచాయతీలో పెన్షన్ అందించామని తెలిపారు.

## వార్డ్ నెంబర్ మృతి

**విడవలూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** మండలం అలగానిపాడు గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బైరమాల కృష్ణయ్య(65) అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఎంపీడీవో నగేష్ కుమారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ 7వ వార్డు నెంబర్ మృతి చెందిన విషయం పై డిపిఒ, ఎలక్షన్ కమిషన్కు తెలియజేయడం జరుగుతుందనిఆమె తెలిపారు.

## కొండ బిట్రగుంట లో ప్రత్యేక పూజలు

**బిట్రగుంట,నవంబర్ 30,ప్రభాతవార్త:** బోగోలు మండలంకొండబిట్రగుంట లోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహస్రదీపాలంకరణ, ఉంజాలసేవ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ ఈఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి

## విద్యార్థిని అంకిత ఆచూకీ లభ్యం...



**కావలి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త...** లింగసముద్రం మండలం పెద్ద పవని గ్రామానికి చెందిన కొమరగిరి అంకబాబు కుమార్తె అంకిత శనివారం పాఠశాల నుండి పరారైనది ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు చేర్చడం జరిగింది కావాలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు పెద్దపవని గ్రామానికి చెందిన కొమరగిరి అంకబాబు కుమార్తె అంకిత (10) విద్యార్థిని కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాల లోని హాస్టల్లో ఉంటూ అదే పాఠశాలలోనాలుగో తరగతి చదువుకుంటుందని ఈనెల 16వ తేదీ సెలవులు మీద వెళ్లి తిరిగి శనివారం సాయంత్రం విద్యార్థి అంకితను ఆమె తండ్రి అంకబాబుతో కలిసి పాఠశాల వర్ధకు రాగా అంకిత తాను పాఠశాలలో ఉండనని ఆమె తండ్రి ఉండగా స్కూల్ నుండి పరిగెత్తుకుని పారిపోవడం జరిగింది కావలి రూరల్ ఇన్స్పెక్టర్ జి రాజేశ్వరరావు, ఎస్సై తిరుమలరెడ్డిలు తన సిబ్బందితో విద్యార్థిని ఆచూకీ తెలుసుకొని విద్యార్థిని అంకితను వారి తల్లిదండ్రులకు చేర్చడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా అంకిత తల్లిదండ్రులు ఇన్స్పెక్టర్ జి రాజేశ్వరరావుకు పోలీసు సిబ్బందికికృతజ్ఞతలు తెలియజేశారు

## తుఫాన్ సందర్భంగా నిరంతర పర్యవేక్షణలో ఆత్మకూరు డివిజన్



**ఆత్మకూరు,నవంబర్30ప్రభాతవార్త:** తుఫాన్ ప్రకటనతో శుక్రవారం నుండి ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో అధికా రులను అప్రమత్తం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని శని వారం ఆత్మకూరు ఆర్డిఒ బి.పావని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తుఫాన్ నేపథ్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులను అప్ర మత్తం చేస్తున్నామన్నారు. ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాల యాల వద్ద, ఆత్మకూరు మున్సిపల్కార్యాలయం, ఆర్డిఒ కార్యాల యంలో తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తుఫాన్ షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు కూడా ఈ భారీ వర్షం కారణంగా అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ జాగ్రత్తగా ఉండాల న్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లోనే ఉంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఆర్డిఒ పావని పేర్కొన్నారు.

## భక్తులకు మెరుగైన వసతులు కల్పించండి- ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం నవంబరు 30, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహాస్వామి భక్తులకు మె రుగైన వసతులు కల్పించాలని స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులుకు సూచించారు. శని వారం ఆయన కుటుంబసమేతంగా మాలకొండ విచ్చేశారు. ఆలయ ప్రధాన పూజారి గౌరీ మరియు నరసింహాచార్యులు ఎమ్మెల్యే దంపతులచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం ఆయన తన సతీమణి సౌజన్యతో కలిసి గోమాతకు పూజలు చేశారు.తదుపరి ఆయన మాలకొండలో రిటైనింగు వాల్ నిర్మాణప్రక్రియను పరిశీలించారు.ఉచిత అన్నదాన కార్యక్రమం పనితీరును నిశితంగా పరిశీలించారు.భక్తులకు సహపంక్తిభోజనంలో వడ్డించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను గురించి ఆలయ డీసీ సాగర్బాబును అడిగారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు .అందుబాటులో ఉన్న వసతులను మెరుగుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు సీఐ మంగారావు, వలేటివారిపాలెం ఎస్సై మరిడినాయుడు,తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం,రిటైర్డ్ డీఈ మాచిరాజు మురళీ,శామీరపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్,కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,కాకుమాని హర్ష,వలేటి నరసింహం,పిల్లి రామచంద్రారెడ్డి,కామినేని అశోక్ ముచ్చు ఓంకారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరావు దాతృత్వం పలువురికి స్ఫూర్తిదాయకం



వలేటివారిపాలెం నవంబరు 30, ప్రభాతవార్త విద్యాభివృద్ధికి దాత ఉప్పుటూరి వెంకటరావు సహకారం పలువురికి స్ఫూర్తిదాయకమని వలేటివారిపాలెం ఎంఈవో-2 మల్లికార్జునరావు అన్నారు.అయ్యవారిపల్లె పంచాయతీలోని 4 పాఠశాలల విద్యార్దులకు అయ్యవారిపల్లె నివాసి ఉప్పుటూరి వెంకటరావు బోధనా సామాగ్రిని బహుకరించారు.తన తండ్రి కొండపనాయుడు మరియు తన కుమారుడు దినేష్ ఇటీవల రోడ్డు ప్రమాదలో అకారణంగా మృతి చెందారు.వారి జ్ఞాపకార్దం దినేష్ జన్మదిన కార యక్రమం సందర్భంగా విద్యార్ధు లకు శనివారం తన సహోదరి నారాయణమ్మ సమక్షంలో జామెంట్రీబాక్స్ లు,ప్యాడ్ లు,నోట్బుక్స్,పెన్లు,పెన్సిళ్లు తదితర సామాగ్రిని అందచేశారు.ఈ సందర భంగా అయ్యవారిపల్లె యూపీ పాఠశాలలో హెడ్మాష్టర్ ముతకని హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభకు ఎంఈవో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ దాతలు దాతృత్వం పలువురికి స్ఫూర్తిదాయకంగానూ విద్యార్దులకు ఉపయోగకరంగానూ ఉంటుందన్నారు.సంబందిత దాత వెంకటరావు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగా (బుజ్జి)వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ పెగడా వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు మేడికొండ ప్రసాద్,ఆవుల నరేష్తోపాటు పలువురు విద్యార్దులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చుండిలో 92శాతం పింఛన్లు పంపిణీ -సుప్రజ



వలేటివారిపాలెం నవంబరు 30, ప్రభాతవార్త మండలంలోని చుండి పంచాయతీలో శనివారం 92శాతం పించన్లు పంపిణీచేశారు.ప్రభుత్వం సామాజిక పించన్లు పంపిణీని ప్రతిష్ఠాత మ్మకంగా తీసుకొంది. ప్రతినెలా 1వ తేదీనే లబ్దిదారులకు సత్వరమే వారి ఇళ్లవద్దనే అందించాలని ఆదేశాలు ఇచ్చింది.అయితే డిశంబరు 1వ తేదీ ఆదివారం కావడంతో సిబ్బంది సెలవురోజన ఇబ్బందిపెట్టకూడదనే ఉద్దేశ్యంతో ఈ నెల 30వ తేదీ శనివారమే పంపిణీకి అధికారులు ఆదేశాలు జారీచేశారు.ఈ మేరకు వలేటివారిపాలెం ఎంపీడీవో నరేంద్రదేవ్ అన్ని సచివాలయాల సిబ్బందిని అప్రమత్తం చేశారు.ఇందులో బాగంగా సచివాలయాల్లో అందుబాటులో ఉన్న సిబ్బందితోపాటు ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ సిబ్బందిని సైతం ఇందుకోసం వినియోగిచారు. ఈ నేపద్యంలో చుండి పంచాయతీలో వెల్ఫేర్ అసిస్టెంటు సుప్రజ, వెటర్నరి అసిస్టెంటు కిరణ్, మహిళాపోలీస్ తదితరులు ఉదయం 6గంటలకే క్షేత్రస్ధాయిలో పించన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రానికి 92శాతం పూర్తిచేశారు. వాస్తవానికి చుండి కాకర్లపాలెం గ్రామాల్లో 396 మంది లబ్దిదారులు ఉన్నారు.మిగిలినవారు వివిధకారణాల వలన గ్రామంలో అందుబాటులో లేరు.వారికి కూడా ఒకటిరెండు రోజుల్లో అందచేస్తామని సుప్రజ తెలిపారు.

## కోనలో కనులు విందు చేస్తున్న లోకోన జలపాతం





**పెంచలకోన(రాపూరు), నవంబరు30ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని లోకోన జలపాతం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు భక్తులకు కనువిందు చేస్తుంది. సుమారు 300 అడుగుల పై నుండి కోండపై నుండి జారుతూ నురుగులు కక్కుతో వేగంగా కోండపై నుండి కింద వున్న నీటి గుండంలోకి జారుతుంది.దీంతో చుట్టూ దట్టమైన పచ్చని కోండల నడుమ జాలువారుతున్న జలపాతాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు,పకృతి ప్రేమికులు ఇక్కడకు చేరుకోని ఇక్కడ వున్న నీటి గుండంలో జలకాలాడుతూ ఆనందిస్తున్నారు.

## నేడు కావలిలో కార్తీకమాస వనభోజన మహోత్సవం

## ఆర్యవైశ్య మిత్రమండలి నేతలు

**కావలి, నవంబర్30 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో కావలి పట్టణ విష్ణాలయం దేవాలయ ప్రాంగణంలో ఆదివారం కార్తీకమాస వనభోజన మహోత్సవం జరుగుతుందని ఆర్యవైశ్యమిత్రమండలి నిర్వాహకులు, సీనియర్ టిడిపినేత వాయిగండ్ల వెంకటేశ్వరరావు, చవల మురళికృష్ణ, కుదవసంఘం అద్యక్షుదు కోట రమేష్, చవల రమేష్‌చంద్రలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయఅతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్తీక వనభోజన మహోత్సవానికి ఆర్యవైశ్య సోదర,సోదరీమణులందరూ కుటుంబసమేతంగా తరలిరావాలని, వాసవి అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని వారు కోరారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణి

**కావలి, నవంబర్30 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలమేరకు ప్రతినెలా 1వతేది పంపిణీ చేస్తున్న పెన్షన్లు ఒకరోజు ముందుగా అందచేయడం జరిగిందని ఏఎంసి మాజీ డైరక్టర్ టిడిపినేత తిరివీధి ప్రసాద్ తెలిపారు. కావలిపట్టణ 20వ వార్డులో శనివారం పెన్షన్లు పంపిణీచేసి ఆయన మాట్లాడారు. ఆదివారం అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్లను అర్హులకు అందచేయడం జరిగిందన్నారు. దీంతో కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే దగుమాటికి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, 20వ వార్డు నాయకులు పాల్గొన్నారు.



## జోరు వానలో కూడా పెన్షన్లు పంపిణీ

**ముత్తుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బ్రహ్మ దేవి స్థానిక టిడిపి నాయకులు సర్వేపల్లి ఐటి విభాగం నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు ఇవ్వడం జరిగిందని టిడిపి నాయకులు నాటారి నాగేంద్రబాబు అన్నారు. అవ్వ తాతలకు ఇబ్బందులు లేకుండా ఒకటో తేదీ ఆదివారం కావడంతో 30వ తేదీన ఇవ్వడం హర్షదాయకమన్నారు. ఒక నెల ఇబ్బందుల వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లిన సరే రెండో నెలలో పెన్షన్ తీసుకోవచ్చని రెండో నెల కూడా ఇబ్బంది అయినా సరే మూడో నెలలో తీసుకోవచ్చని ఆయన అన్నారు. జోరు వానలో కూడా అధికారులు పెన్షన్ అందజేయడం చాలా హర్షదాయకమని ఆయన అన్నారు.

## ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 30, ప్రభాతవార్త :** పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఆన్ లైన్ మోసాలకు బాగుపడే వారి సంఖ్య రోజురోజుకీ గణనీయంగా పెరుగు తోందని, అటువంటి మోసాల పట్ల బ్యాంకుల లావాదేవీల విషయంలోనూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు నగరం 54వ డివిజన్ కార్పొరేటర్ సఫియా ముజీర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక భగత్ సింగ్ కాలనీలో బ్యాంకుల్లో లావాదేవీలపై ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవహారాల్లో ప్రజల అవగాహనలేమిని ఆసరా చేసుకుని పలువురు వివిధ రకాలుగా ఆన్ లైన్ మోసాలు చేస్తున్నారని, దానివల్ల పేద మధ్యతరగతి ప్రజలు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా ఉండాలన్నారు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని ఓటీపీ చెప్పాలని అడిగే వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆర్బిఐ సహకారంతో ట్రీస్ సంస్థ సామాన్యులకు బ్యాంకుల లావాదేవీల విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. ట్రీస్ సంస్థ నిర్వాహకులు నౌరాజ్ చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు. స్థానిక మహిళలు పాల్గొన్నారు.




## మైసూర్ ఫ్రీ మెడికల్ కేర్ వారి గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని

## నిర్వహించిన ముస్లిం డవలప్‌మెంట్ ఆర్గనైజర్ కమిటీ

**కందుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త ;** కందుకూరు పట్టణంలో పోతురాజు మిట్ట షాదీ ఖానాలో కందుకూరు డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మైసూర్ ఫ్రీ మెడికల్ కేర్‌వ ఆరి గుండె జబ్బుల వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. మైసూర్ నుండి డాక్టర్ హరున్ రషీద్ ఎలాంటి ఆపరేషన్ లేకుండా మందులతో నయం చేసే విధంగా మందులు అందించారు. ఈ అవకాశాన్ని కందుకూరు ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 200 మంది వరకు పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ అందరికి గుండె పరీక్షలు , రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. ఆ తర్వాత వారికి మందులు తక్కువ ధరలకు అందించారు. ఈ మెడికల్ క్యాంపు సహకరించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు ప్రజలకు కందుకూరు ముస్లిం డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ క్యాంపులో పాల్గొన్న కందుకూరు ముస్లిం ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు ఎండీ నజీర్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, సెక్రటరీ షేక్ సన్నాని భాష, కమిటీ సభ్యులు సంధాని, బీఎస్ఎన్ఎల్, ఎజాజ్ అహ్మద్, రఫీ, హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## జోరువానలో సైతం పింఛన్ పంపిణీ కార్యక్రమం

**ఉదయగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని యర్రబల్లికుంట గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు, ఉదయగిరి, దాసరపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమం చేయటం జరిగింది. పెన్షన్ లబ్దిదారులకు ఒక రోజు ముందుగానే వర్షంలోనే వారి ఇంటి వద్ద టీడీపీ నాయకులు హరీష్ యాదవ్, నరేంద్ర రెడ్డి, శ్రీనురెడ్డి సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో నూతన అధ్యాయం

**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** పింఛన్ పంపిణీ వ్యవస్థలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఒక నెల పింఛన్ తీసుకోకపోయినా మరుసటి నెలలో లబ్దిదారునికి ఆ పింఛన్ ఇచ్చే వారు కాదన్నారు. దీని వలన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులుకు గురయ్యేవారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని రెండు నెలలు పింఛన్లు తీసుకోకపోయినా మూడవ నెలలో మూడు నెలలకు సంబంధించిన పింఛన్లు పంపిణీ చేసేలా ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది పంఛన్‌దారులకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో 1వ తేది సెలవు అయితే ఆ రోజు పింఛన్ ఇచ్చే వారు కాదని, మరుసటి రోజు ఇచ్చే వారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 1వ తేది సెలవు అయితే ముందు రోజే పింఛన్లు పంపిణీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నారు. ఈ సందర్భంగా రెండు నెలలకు సంబంధించిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులురెడ్డి, సచివాలయ ఉద్యోగులు వెంకటేష్, మహిళా పోలీస్ తదితరులు ఉన్నారు.



## కండలేరులో 53.145 టీయంసీల నిటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు30ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి53.145 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 4400 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 609 క్యూసెక్కుల చొప్పున మొత్తం 5009 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 1680 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 210 క్యూసెక్కులు చొప్పున మొత్తం 1950 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.



## ఎమ్మెల్యే కురుగోండ్లచే సి,యం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**రాపూరు, నవంబరు30ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ చే శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ నిర్వహించారు. రాపూరు మండలం లోని పంగిలి గ్రామానికి చెందిన ఆర్టీసి ఉద్యోగి కూకాటి నరసయ్య అనారోగ్యానికి గురై చికిత్స పోందుతూ రెండు నెలల క్రింతం మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబసభ్యులు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. దీంతో ఎమ్మెల్యే వారి ధరఖాస్తును సియం కార్యలయానికి పంపి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1,79,500 రూపాయిలు మంజూరు చేయించారు. ఈ మేరకు ఇందుకు సంబందించిన చెక్కును ఎమ్మెల్యే మృతుని భార్య కూకాటి బుజ్జమ్మకు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకట రమణా రెడ్డి, మూరంరెడ్డి మదుసూధన్ రెడ్డి, కూకాటీ పెంచలయ్యలు వున్నారు.



## జోరు వానలోను మండలంలో 5732 ఫింఛన్‌లు పంపిణీ

**రాపూరు,నవంబరు30ప్రభాతవార్త :** డిసెంబర్ నెలకు సంబందించిన సామాజిక ఫించన్‌లను ప్రభుత్వ ఆదేశాల మేరకు రాపూరు మండలంలో శనివారం ఉదయం నుండి జోరు వాన వున్నప్పటికి యంపీడీఓ మారెళ్ళ భవాని ఆధ్వర్యంలో 5732 ఫించన్‌లను సచివాలయం సిబ్బంది పంఫిణీ చేశారు. డిసెంబర్ 1వ తేది ఆదివారం రావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే ఈ పించన్‌లు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 6478 ఫించన్‌లు వుండగా వీటిలో 5732 ఫించన్‌లను ఉదయం 6 గంటల నుండే ఫించన్ దారుల ఇళ్ళ వద్ద సచివాలయం సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందజేశారు. మండలంలో 88.48 శాతం ఫించన్‌ల పంపిణీ జరిగిందని మిగిలిన 746 మంది ఫించన్ దారులు ఇళ్ళ వద్ద అందుబాటులో లేకపోవడంతో వారికి సోమవారం ఫించన్‌లు ఆందజేస్తామని యంపీడీఓ మారెళ్ళ భవాని తెలిపారు.



## టీఆర్ఆర్ కళాశాలలో ఎయిడ్స్ అవగాహన దినోత్సవం

**కందుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్ఎస్ఎస్, మహిళా సాధికార విభాగాలు సంయుక్తంగా శనివారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ ఒకటో తేదీన ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులో ప్రతి సంవత్సరం అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఇప్పటికి కూడా సైలెంట్ కిల్లర్‌గా ఉందని, విద్యార్థులందరూ ఈ విషయాలను గమనించి, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఐ.అనూష మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి మానవ శరీర వ్యాధి నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని తద్వారా మనిషి ఎయిడ్స్ వ్యాధితో పూఁటరాడలేక ప్రాణాలు కోల్పోతాడని తెలియజేశారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు కాబట్టి దీనికి నివారణే మార్గమని సూచించారు. అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ ర్యాలీగా తరలివెళ్లి పుర ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి మానవహారంగా ఏర్పడి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకి సంబంధించిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, మహిళా సాధికార విభాగం అధ్యక్షురాలు షేక్ షానాజ్ బేగం, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్‌బాబు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వర్షంలో సైతం పెన్షన్లు పంపీణి

**బుచ్చి నవంబర్ 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం నాయకులు ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డవలప్ మెంటో కార్పొరేషన్ డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ వైష్ణవి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రతి ఇంటికి వెళ్ళి పెన్షన్లు పంపీణి చేశారు. ఈ సందర్భంగా డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామి మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు విజన్ కలనాయకుడని అన్నారు. ఏప్రభుత్వం చేయని విధంగా 1 వ తేది కన్నా ముందే 30 వ తేది పెన్షన్ పంపీణి చేయడం ఒక చరిత్ర అని ఆయన ప్రశంసించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం నూటికి నూరుశాతం తమ పరధిలో పెన్షన్లు పంపీణి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట టిడిపినాయకులు వల్లూరు శ్రీనివాసులు తదితరులున్నారు.



## లబ్ధిదారులకు సామాజిక పెన్షన్ ల పంపిణీ

**నెల్లూరు అర్బన్, నవంబర్ 30, ప్రబత వార :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమములో, భాగంగా డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి పొట్టే పాలెం సచివాలయం పరిధిలో పెన్షన్‌ల పంపిణీను పరిశీలించి పెన్షన్‌ల ను పంపిణీ ,చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా 12 గంటలకు జిల్లా మొత్తంలో 307795 పెన్షన్ లకు గాను 254670 పెన్షన్ లను ,బయోమెట్రిక్, అతేంటి కేషన్ ద్వారా లబ్ది దారులకు, పంపిణీ చేసి 82.72ను పూర్తి చేయడం జరిగింది అని డీపీ నాగ రాజు కుమారి తెలిపారు.



## దేవస్థానానికి రూ. లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేత

**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** నెల్లూరు బాలాజీనగర్ ప్రాంతానికి చెందిన సూదలగుంట పద్మావతి మహాశివునిపై ఉన్న ప్రత్యేకమైన భక్తి భావంతో రూ. లక్ష ఆలయం పేరిట బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ను శనివారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్‌కు అందజేశారు. కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానానికి దాత పద్మావతి ప్రత్యేకమైన భక్తిభావంతో ఈ లక్ష రూపాయల బాండ్‌ను అందజేశారు. ఈ డిపాజిట్ ద్వారా వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వితరణ చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె ఆలయ ఈవోకు సూచించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ స్వామివారిపై ఉన్న అపారమైన భక్తిభావంతో దాత పద్మావతి ముందుకు వచ్చి లక్ష రూపాయలు బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ను అందజేయడం పట్ల ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా సాయి పల్లకి సేవ

**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** షిరిడీ సాయి మందిరంలో నిర్వహిస్తున్న పల్లకి సేవ కార్యక్రమంలో కోవూరు మండలం పడుగు పాడు గ్రామానికి చెందిన గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి బృందం సభ్యులు పాల్గొని సాంప్ర దాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. వీరందరికీ సాయి మందిర నిర్వా హకులు ప్రత్యేక ఏర్పాటు కూడా చేపట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతా సాయి భక్తుల నినాదాలతో కీర్తనలతో నిండిపోయింది.



## వినోద్ ఫౌండేషన్ స్థాపించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంది

**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 30,ప్రభాతవార్త:** వినోద్ ఫౌండేషన్ స్థాపించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ద సౌత్ 9 అండ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 3 తేదీన ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరం నందు గల టౌన్ హాల్ ప్రాంగణంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నవలా రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ వక్తగా పాల్గొంటారని పేర్కొన్నారు.విద్యార్థిని విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి జీవితంలో లక్ష్యం ఏర్పరచుకోవడం,శరీర మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ఇలా పలు సామాజిక అంశాల పై విద్యార్థులకు తగు సూచనలు అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వినోద్ ఫౌండేషన్ ఫౌండర్ మనపాటి చక్రవర్తి తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదని అన్నారు.

## ఆర్ఎస్ఆర్ విద్యార్థులచే వితరణ

**బిట్రగుంట,నవంబర్ 30,ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతుల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరా మిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డేని పురస్కరించుకొని తాళ్లపాలెంలోని రూరల్ హెల్త్ సెంటర్ లో ఉన్న వారికి నిత్యావసర వస్తువులు ,కాస్మో స్టిక్స్ వితరణ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు.వారు మాట్లాడుతూ తాళ్లపాలెం లో ఉన్న రూరల్ హెల్త్ సెంటర్లో ఉన్న అనాధ బాల బాలికలకు,ఎయిడ్స్ పేషంట్లకు వితరణగా బియ్యము, కందిపప్పు, చింతపండు, కాస్మోటిక్స్,పండ్లు బిస్కెట్లు,ప్లేటు గ్లాసులు తదితరులు వారికి అందజేసినట్లు తెలిపారు.అలాగే ముంగమూరు కూడలిలో గల ఎయిడ్స్ ఆదరణ కేంద్రము లో ఉన్న అనాధలకు కూడా పండ్లు,బిస్కెట్స్ తదితర ఐటమ్స్ ను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్ వి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ఏ కిరణ్ కుమార్ అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాలుపల్లిగుంతపాలెంలో పెన్షన్ పంపిణీ

**మర్రిపాడు, నవంబర్30ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని బాలుపల్లిగు ంటపాలెంలో రాష్ట్ర దేవాదా య- ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారా యణ రెడ్డి సూచ నమేరకు మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షుడు శాఖ మూరి నారాయణల ఆధ్వర్యంలో శనివారం పెన్షన్లు పంపిణీ చేశారు. డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో నవంబర్ 30వ తేదీన ఉదయమే మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర ప్రసాద్ చేతుల మీదుగా ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. వర్షం వస్తున్నా ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ గౌస్‌బాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, విఎఎ లక్ష్మి లహరి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంధాలయ ఉద్యోగులకు అండగా ఏపీ ఎన్‌జిజిఓ సంఘం

**నెల్లూరు,నవంబరు30 ప్రభాతవార్త – విద్య :** గ్రంధాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్‌జిజిఒ సంఘం తరపున తమ పూర్తి సహాయ సహకారాలను అంది స్తామని సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్దానిక డిపి గ్రందా లయంలో నిర్వహించిన నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గంధ్రాలయ సంస్దల ఉద్యోగులకు జీతాలు010 పద్దు ద్వారా చెల్లింపులు జరిపేలా కృషిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం గ్రంధాలయ ఉద్యోగులకు జీతాలు కూడా సరిగ్గా రానిపరిస్దితి నెలకొందన్నారు. రాష్ట్ర గ్రంధాలయ సంస్దల ఉద్యోగుల సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీ మాట్లాడుతు గ్రంధాలయానికి 350కోట్ల బకాయిలు ఉన్నాయని, జిల్లాలో నగర పంచాయితీలు, నెల్లూరు కార్పొరేషన్ మెత్తం కలిపి సుమారు 40 కోట్ల మేర బకాయిలు ఉన్నాయన్నారు. ఆయా పన్నులు వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి జప్లికర్ అలి, విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## కలువాయి భూ బాధితులకు అండగా జనసేన

**నెల్లూరు,నవంబరు30 ప్రభాతవార్త–విద్య :** తమ భూమి ఆక్రమణకు గురైందని వచ్చిన బాధితు లను అండగా ఉండి న్యాయం జరిగేలా చూస్తా మని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హామీ ఇచ్చారు. జనవాణి కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలంకు చెందిన బాధితులు జనసేన కార్యాలయానికి చేరుకుని భూ ఆక్రమణపై ఫిర్యాధు ఇచ్చారు. ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతు దశాబ్దాల క్రితం కలువాయి మండలంలో ప్రభుత్వం బాధితులకు రెండు ఎకరాల భూమిని ఇవ్వటం జరగిందన్నారు. దీనిని గత 7 ఏళ్లగా వైకాపా నాయకుల అండతో స్దానికులు ఆక్రమించి ఇబ్బందులకు గుర్తి చేస్తున్నారని, రెవెన్యూ అధికారులైన ఆర్ఐ, తాశీల్దార్ ల దృష్టికి సమస్యలను తీసుకువెల్లినా బాధితులను ఇంత వరకు న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం బాధితులు కలువాయిలోని జనసన నాయకులు మనోహర్‌తో కలిసి తమకు వారి సమస్యలు తెలిపారన్నారు. కోర్డు తీర్పు ఉన్నా అధికారులు స్పందించక పోవటం విచారకరమని వెంటనే అధికారులు స్పందించి ఆక్రమణ దారులపై నోటీసులు జారీ చేయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితులను న్యాయం జరిగే వరకు తమ పార్టీ తరపున బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, బాధితులు,స్దానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ ఆర్థిక చేయూత

**ఆత్మకూరు, నవంబర్30,ప్రభాతవార్త:** ఆత్మకూరులోని అయ్యప్పస్వామి భక్తులకు పూజా కార్యక్రమాల నిర్వహణకు శ్రీసాంబశివా చారిటబుల్‌ట్రస్ట్ చేయూతనిచ్చారు. ఆత్మకూరు పట్టణంలో నవంబర్ 16వ తేదీన జరిగిన పడిపూజ కార్యక్రమానికి ట్రస్ట్‌చైర్మెన్ కంచిపరమేశ్వర్‌రెడ్డి 2,62,400రూపాయల నిధులను అందించారు. ఆత్మకూరు అయ్యప్ప సేవా సమాజం తరపున పరమేశ్వరరెడ్డి ధాతృత్వానికి అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.



## చెరువులో చేపల సాగుకు బహిరంగ వేలం

**లింగసముద్రం, నవంబర్ 30, ప్రభాతవార్త :** మండలంలోని మేదరమెట్లపాలెం గ్రామంలోని ఊరు చెరువులో చేపలు వేసి పెంచుకుని అమ్ముకొనుటకు ఈనెల 7న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి పీవీ శ్రీహరి ఓ ప్రకటనలో తెలియజేశారు. రెండు సంవత్సరాలకు చేపల సాగు చేసుకొనుటకు గ్రామంలోని రామాలయం వద్ద ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు సమక్షంలో ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని, కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.5వేలు రుసుం చెల్లించాలని, వేలం పాట తదనంతరం రుసుం తిరిగి చెల్లించబడును. ఈ వేలం పాటకు పాటించాల్సిన షరతులను వేలం పాట రోజున చదివి వినిపంచడం జరుగుతుందని తెలిపారు.



## ఉలవపాడులో పింఛన్ల కార్యక్రమం

**ఉలవపాడు నవంబర్ 30, ప్రభాతవార్త :** ఉలవపాడులో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉలవపాడు మండలం టీడీపీ అధ్యక్షులు రాచగల్ల సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఒకటో తేదీన ఆదివారం కావడంతో ముందుగా వృద్దులకు, దివ్యాంగులకు ఇతరులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.

## తీర ప్రాంతాల్లో పర్యటించిన కొండ్రెడ్డి

**ఇందుకూరుపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద ఫెంగల్ తీవ్ర తుఫాన్ నేపథ్యంలో శనివారం నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సముద్ర తీర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలను స్వయంగా కలుసుకుని తీవ్ర తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరు కూడా అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని, ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తీర ప్రాంతంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఉలవపాడు, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం రామాయపట్నం తీర ప్రాంతంలో శనివారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. తుఫాన్ దృష్ట్యా రామాయపట్నం వద్ద సముద్రం అలల తీవ్రతకు కోతకు గురైన సముద్ర ప్రాంతాన్ని అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నైరుతి బంగాళఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ సందర్భంగా రామాయపట్నం ప్రాంతాల్లో పర్యటించి తుఫాన్ ప్రభావం వలన తీవ్ర గాలులు పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన దృష్ట్యా పశువుల కాపరులు పొలాల్లో పని చేసే రైతులు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు వేటకు వెళ్లరాదని సూచించారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాగేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు గ్రామ సచివాలయం వద్దప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన అధికారులకు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమైన చోట సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎవరికి ఏ కష్టం వచ్చిన ఆదుకునేందుకు సిద్దంగా ఉండాలని సచివాలయ ఉద్యోగులకు కూటమి నేతలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, స్థానిక టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృపింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు),నవంబరు30ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, గోపూజ,పూలాంగి సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి 9.30లకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో కళ్యాణమహోత్సవాన్ని వేదపండితులు వేదమంత్రోచ్ఛారణలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ప్రాకారోత్సవం నిర్వహించి సహస్ర దీపాలంకరణ సేవనిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన వసతి,దర్శనం, బోజన, ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,పులగల నరసింహ తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా,ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి,నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ఫెంగల్ తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సైదాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త** ఫెంగల్ తీవ్ర తుఫాన్ హెచ్చరికల నేపధ్యంలో సైదాపురం మండలంలోని ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ ఈగ రమాదేవి తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు ఫెంగల్ తుఫాన్ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తుఫాన్ సమయంలో తీవ్రమైన పెనుగాలులు, పిడుగులు పడే ప్రమాదం ఉండే అవకాశం ఉన్నందున అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆమె తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి గ్రామంలో వీఆర్వోలను అందుబాటులో ఉంచామని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అవసరమైన సహాయక చర్యలను పొందాలంటే తహశీల్దార్ కార్యాలయం దృష్టికి తీసుకు రావాలని ఆమె ప్రజలకు సూచించారు.

## స్వర్ణ పంచాయత్ ఆన్‌లైన్ మరింత వేగవంతం కావాలి



**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని పంచాయతీలు స్వర్ణ పంచాయత్ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసేలా ప్రత్యేక చర్యలు తీసు కోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఎల్. శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోవూరు గ్రా మ పంచాయతీ కార్యాలయాన్ని శని వారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. మాట్లాడుతూ ఈ స్వర్ణ పంచాయత్‌లో ప్రతి పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిదంగా పంచాయతీకి సంబంధించిన పన్నులు మరింత వేగవంతం చేసి సకాలంలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొ న్నారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్యంపై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఉన్నారు.

## జోనువానలోనూ రోజు ముందుగానే పించన్ల పంపిణీ



**నెల్లూరు,నవంబరు30 ప్రభాతవార్త-విద్య** కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో పేదలను ఇచ్చే పింఛన్లను ఒక్క రోజు ముందు గానే వారికి అందించి స్వర్ణయుగానికి నిజమైన నిదర్శనంగా నిలిచామని జనసేన పార్టీ నాయకులురాలు గునుకుల విజలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక 16వ డివిజన్‌లో జోరువానను సైతం లెచ్చచేయకుండా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమే పాల్గొని అర్హులకు పించన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి సూచనల మేరకు నేడు గుర్రాల మడుగు సంఘంలో పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందన్నారు. అలాగే ప్రజలకు అందాల్సిన రెషన్ బియ్యాన్ని ఇదర దేశాలకు మాఫియా తరలిస్తుంటే వారిని భయపడకుండా పట్టుకుని తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ షిప్‌పు సీజ్ చేసి ప్రజల ఆంక్షాలకు ఆరాధ్యులైయ్యారన్నారు. నిజాయితీ కలిగిన వారికి ఓటు వేసి గెలిపిస్తే పరిపాలన ఇలానే ఉంటుందన్నారు. అలాగే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పేదలకు టిడ్కో గృహాలను అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపటం జరిగిందన్నారు. మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి నగరంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఇందులో బాగంగా రేపు ఆదివారం కావటంతో నగరంలో ఒక్కరోజు ముందుగానే పించన్లు అందించటం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులను , కార్డుదారులను నిర్లక్ష్యం చేశారన్నారు. దీనిని పరిష్కరించేందుకు నూతన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన రేషన్ కార్డుల మంజూరుకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమమే తమ కర్తవ్యమకి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ కుమారి, విజయలక్ష్మీ, ప్రశాంత్‌గౌడ్, కార్పోరేషన్ సెక్రటరీ హేమచంద్ర యాదవ్, యాసిన్, షబ్బీర్,ఫిరోజ్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "ఎల్లోడే" సంబరాలు



**కావలిరూరల్, నవంబర్30 ప్రభాతవార్త** కావలిపట్టణంలోని గోళ్లమూడివారి వీధిలో ఉన్న నలంద ఒలంపియాడ్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌నందు ఎల్లోడే సంబరాలు శనివారం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు పైనాపిల్, అరటిపండ్లు, నిమ్మకాయలు, జెల్లి, మామిడిపండ్లు మొదలైన వేషధారణలో అందరిని అలరించడం జరిగింది. ఒక్కసారిగా పాఠశాల ఆవరణమంతా పసుపుమయంగా మారిపోయింది. ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్ యండి వశీం మాట్లాడారు. ఎల్లోడే సంబరాల్లో భాగంగా పిల్లల వేషధారణ తమను ఎంతగానో అలరించిందని తెలియచేశారు. పిల్లలను చక్కగా అలంకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేయడం జరిగిందన్నారు. సరస్వతిదేవిని గౌరవించడానికి పసుపురంగును ధరిస్తారని మరియు భారతీయ సంస్కృతితో పసుపురంగుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పసుపురంగు విశిష్ఠతను మరియు అందులోని రహస్యాన్ని గురించి వివరించడం జరిగింది. ఈ విధంగా పసుపురంగు ప్రాముఖ్యతను తెలియచేస్తూ యల్లోడే సంబరాలను నలంద ఒలంపియాడ్ స్కూల్‌నందు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సదస్సులను అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా అధ్యాపకులకు సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శని వారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కు మార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఉన్న అధ్యాపకులకు క్రమం తప్పకుండా ఎటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ సదస్సులో కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్‌మెంట్‌పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో కళాశాలలోని అన్ని విభాగాల అధ్యాపకులు పాల్గొని లైసెక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో వివిధ ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ మీద శిక్షణ పొందడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, ఏఐ ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్రకుమార్, టి. సాయిప్రసాద్‌రెడ్డి, తదిత రులు పలు సూచనలు చేశారు. సమన్వయకర్తలుగా ఎస్. నాగమణి, కె. బాల కృష్ణలు వ్యవహరించారు.

## గంజాయి, డ్రగ్స్ కట్టడికి ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ కట్టడికి ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు.కోవూరులోని తెలుగుదేశం పార్టీకార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరిగాయని, దీని వలన యువత, విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ నియం త్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన రాష్ట్ర గంజాయి హబ్‌గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలతో పాటు శ్రీలంక లాంటి దేశాలకు సైతం నెల్లూరు నుంచే గంజాయి సరఫరా జరిగేదని, ఇందులో కొంతమంది వైసీపీ నాయకుల ప్రమేయం ఉండడం వలన పోలీస్ యంత్రాంగం కూడా ఏమీ చేయలేకపోయిందన్నారు. గంజాయికి అలవాటు పడిన వారు నేరా లు చేయడం మొదలు పెట్టారని, దీని వలన నేరాల సంఖ్య పెరిగిందన్నారు. గంజాయి నియంత్రణ చేపట్టడంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా విఫల మయ్యారన్నారు. ఎక్కడ పడితే అక్కడ గంజాయి దొరకడం వలన ఇంటర్ చదివే విద్యార్థులు కూడా దీనికి బానిసలయ్యారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గంజాయి , డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకున్నా రన్నారు. గత ఆరునెలల్లో కొంత వరకు గంజాయిని నియంత్రించడంతో పాటు గంజాయి వలన కలిగే దుష్పలితాలను గురించి యువతలో అవగాహన కల్పించే కార్యక్ర మాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో పూర్తిస్థాయిలో గంజాయి,డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఎలైట్ యాంటీ నార్కొటిక్ గ్లూ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అనే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీని ద్వారా రాష్ట్రస్థాయిలోనూ , జిల్లా కేంద్రాల్లోనూ ఈగల్ స్టేషన్లు ఏర్పాటు చేస్తార న్నారు. అదేవిధంగా 1972 అనే టోల్‌ఫ్రీ నెంబర్ కూఆ ఏర్పాటు చేశారని, ఈగల్‌కు సమర్థులైన అధికారులను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**కోవూరు, నవంబం30 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కార్తీక శనివారం పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం కార్యక్రమాన్ని కడుకమనీయంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు కాంత్రి స్వామి, నందకిషోర్ స్వామిలు ఆధ్వర్యంలో ఈ కళ్యాణం కార్యక్రమాన్ని కడుకమనీయంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. కార్తీక మాస ఆఖరి శనివారం కావడంతో ఈకళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కళ్యాణానికి ఉభయకర్తలుగా పరిటాల మురళీ కుటుంబ సభ్యులు,సుమన్ హార్డ్‌వేర్ పెయింట్స్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్య దర్శి సింగంశెట్టి రమేష్‌బాబు,కోశాధికారి మెంటారమేష్‌బాబు,ఉపాధ్యక్షులు సీహెచ్ వెంకట సుబ్బయ్య, భక్తులు ఉన్నారు.

## వర్షాన్నిసైతం లెక్కచేయకుండా పెన్షన్ల పంపిణి



**కావలిరూరల్, నవంబర్30 ప్రభాతవార్త** వర్షాన్నికూడా లెక్కచేయకుండా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు నెల్లూరుపార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కావలిరూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితీ నడింపల్లి గ్రామంనందు శనివారం ఎన్‌టి ఆర్ భరోసా పెన్షన్లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లాడారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు 1వతేది ఆదివారం అయినందున ముందురోజు శనివారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామసచివాలయ సిబ్బంది సహకారంతో పెన్షన్‌దారులకు భరోసా కల్పిస్తూ ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలియచేశారు. ముందుగానే అదేకాకుండా వర్షంలోకూడా పెన్షన్లను అందచేసినందుకు పెన్షన్‌దారులు హర్షం వ్యక్తంచేయడం జరిగింది. పెన్షన్‌దారులు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎంఏ డాక్టర్లను ఘనంగా సత్కరించిన జనవిజ్ఞానవేదిక



**కావలి, నవంబర్30 ప్రభాతవార్త** కావలి పట్టణ రవినర్సింగ్‌హోమ్‌లో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శనివారం ఐఎంఏ డాక్టర్లను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక గౌరవఅధ్యక్షులు, వివిధ సంఘాలబాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో ఐఎంఏ ఉత్తమ బ్రాంచ్ అవార్డు అందుకున్న, ఏరియా వైద్యశాల మాజీ సూపరిండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ గోపీకృష్ణ, ఉత్తమసమాజ సేవా అవార్డు డాక్టర్ పి.శివప్రసాద్‌లను సత్కరించడం జరిగిందన్నారు. ఇటీవల కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌శాఖ నిర్వహించిన బ్లడ్‌డొనేషన్ క్యాంపులో 1274 యూనిట్లు రక్తాన్ని సేకరించి ఐఎంఏ నేషనల్ అవార్డునుకూడా అందుకున్నారన్నారు. కావలి ఐఎంఏ జాతీయ, రాష్ట్ర అవార్డును సాధించడం కావలి పట్టణ డాక్టర్లకు, ప్రజలకు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, సంయుక్త కార్యదర్శులు గుణకల శివయ్య, గాదిరెడ్డి మురళీకృష్ణ, కార్యవర్గసభ్యులు కె.జాన్, యస్. మాలకొండారెడ్డి, యస్‌కె.జమీర్, పివియన్ సుధాకర్, మొగిలిశెట్టి జమున, అళహరి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## తీరంలో ఎగసిపడుతున్న అలలు అప్రమత్తమైన అధికారులు



**కావలిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పెంగల్ తుఫాన్‌గా మారి కావలిరూరల్‌మండలంలో వర్షాలు గత రెండు రోజులనుండి విస్తారంగా పడుతున్నాయి. కావలిరూరల్ మండల తీరప్రాంతమైన తుమ్మలపెంట, చెన్నాయపాళెం, పెద్దపట్టపుపాళెం, కొత్తసత్రం తదితర సముద్ర తీరప్రాంతాల్లో తుఫానుప్రభావంతో గంటకు 45 కిలోమీటర్లనుండి 75 కిలోమీటర్లవేగంతో భారీగా గాలులు వీస్తున్నాయి. సముద్రంలోని అలలు ఎగసిపడుతూ సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్రంలోని అలలు సుమారు 10 అడుగుల ఎత్తువరకు ఎగసిపడుతున్నాయి. సముద్రం 15 నుండి 20మీటర్లవరకు ముందుకురావడం జరిగింది. మత్స్యకారులకు చేపలవేటలకు వెళ్లరాదని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీచేయడం జరిగింది. మత్స్యకారులు తమ బోట్లను, వలలను సముద్రతీరప్రాంతనుండి ఎత్తైన ప్రదేశాలకు తరలించుకోవడం జరిగింది. మండలంలో విస్తారంగా వర్షాలు పడుతుండడం వలన మత్స్యకార గ్రామాల లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలను మరియు ఇతరగ్రామాల లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలను ఎత్తైన ప్రదేశాలకు కాని, తుఫాను పునరావాసకేంద్రాలకు కాని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రాలకు కాని తరలివెళ్లాలని అధికారులు ఆదేశించి అప్రమత్తం కూడా చేయడం జరిగింది. కొందరిని ఇప్పటికే సురక్షితప్రాంతాలకు కూడా తరలించడం జరిగింది. తుఫాను ప్రభావం ఎక్కువగా లేకపోయినా గాలులు వీస్తుండడంతో అక్కడక్కడ చెట్లు పడిపోవడంతో విద్యుత్‌కు కూడా కొంత అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే అప్రమత్తం అవడంకూడా జరిగింది. తుఫాన్ తీరం దాటేంతవరకు ఈదురుగాలులు, భారీవర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలను, మత్స్యకారులకు అప్రమత్తం చేస్తున్నారు. సముద్రతీరప్రాంతంవైపుకు వెళ్లనీయకుండా రెవిన్యూ,పోలీసు,మెరైన్ పోలీసులు అప్రమత్తమై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిబందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

## సమన్వయకర్తల సమీక్షలో మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్30 ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరుజిల్లా వైసిపి అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి కావలినియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రానున్నరోజుల్లో అనుసరించవలసిన విధానాలు, వైసిపిపార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ అనుబంధకమిటీలపై చర్చలు జరిపారు. కావలి నియోజకవర్గంలో నెలకొనిఉన్న సమస్యలపై మాజీ మంత్రి కాకాణి దృష్టికి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్‌కుమార్‌రెడ్డి తీసుకువెళ్లారు.

## జోరువానలో కూడా ఆగని సేవా కార్యక్రమాలు



**ఆత్మకూరు,నవంబర్30ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల ముగ్గురు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్, నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10 వేల రూపాయల వంతున కర్మకాండల కోసం ఆర్థికసహాయం శనివారం అందజేశారు. పట్టణంలోని 12వార్డులోని ఒంగోలు సరస్వతి కుటుంబా నికి,13వ వార్డులోని పాటూరు పెంచలయ్య కుటుంబానికి, 19వ వార్డులోని శిలి పెంచలయ్య కుటుంబానికి 10వేల రూపాయలు అందజేశారు. బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ



**సంగం నవంబర్ 30 ప్రభాతవార్త** ఫంగల్ తుపాన్ తీరం దాటుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగం సిఐ వేమారెడ్డి తెలిపారు.నదితీరంలో ఉండే ప్రజలు పశువుల్ని తీసుకొని నదిలో దిగరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రస్తుత తరుణంలో దూరప్రయాణాలు ఆపుకోవాలని సూచించారు. వర్షాల దృష్ట్యా ప్రజల సహాయార్థం పోలీసు సిబ్బంది ఎల్ల వేళలా అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. వర్షం తగ్గేంత వరకు ప్రజలు ఇండ్లలోనే ఉండాలని ఆయన సూచించారు.

## కామేశ్వరరావు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



**నెల్లూరు, నవంబర్ 30, ప్రభాత వార్త-వైద్యం** విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపి, తాను ఆత్మబలిదానం చేసుకున్న ఎస్ఏఎస్ కామేశ్వరరావు గురించి ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్లో కీ.శే ఎస్ఏఎస్ కామేశ్వరరావు(శ్రీమాన్ ఆదిభట్ల సూర్య కామేశ్వరరావు) 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విజయన్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులలో వెలుగులు నింపిన ఎస్ఏఎస్ కామేశ్వరరావు 1939 శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకా అద్దాడ గ్రామంలో జన్మించారని చెప్పారు. వారు విద్యుత్ సంస్థలో డ్రాఫ్టుమెన్‌గా జీవితాన్ని ప్రారంభించాడన్నారు. విద్యుత్ సంస్థలోని స్థితిగతులను చూసి కలత చెంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని నిర్ణయించుకుని అహర్నిశలు విద్యుత్ కార్మికుల కోసం పోరాడి 29-11-1973 న విద్యుత్ సౌద చైర్మన్ ఛాంబర్ ముందు నిప్పంటించుకుని ఆత్మహుతి చేసుకు న్నారు. తర్వాత 30-11-1973 వారు పరమపదించారని ఆయన తెలిపారు. నేడు మనం అన్ని సదుపాయాలు పొందుతున్నామంటే వారే కారణం అని రాబో యే కొత్తగా విద్యుత్ సంస్థలో చేరిన ప్రతి ఉద్యోగి వారి గురించి తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు రూరల్ ఏ.సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అకౌంట్ ఆఫీసర్ విజిత, అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ నాగమణి, వెంకటేష్, పర్సనల్ ఆఫీసర్ సురేష్, 327 యూనియన్ రీజనల్ సెక్రటరీ తలమంచి శ్రీనివాసులు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బ్రహ్మయ్య, అసిస్టెంట్ వెండి వెంకటేశ్వర్లు, బండి భాస్కరయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాల నివారణకు కృషి



**నెల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** మాతా శిశు మరణాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వైద్యులకు సూచించారు. శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో పెంచలయ్య అధ్యక్షతన మాతా శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా డీఎంహెచ్ఓ జిల్లాలో 2024 గత అక్టోబర్ నెలలో సంభవించిన 2 మాతృమరణాలు, 6 శిశు మరణాలకు గల కారణాలు, లోపాలు గుర్తించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని గుర్తించి త్వరితగతిన నమోదు చేయాలని, అన్ని రకాల పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణీలను గుర్తించి వారికి ఎటువంటి ఆటంకం లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకు రాలకకు పూర్తి బాధ్యత అప్పగించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అర్హులైన ప్రతి గర్భిణీకి బాలింతకు జేఎస్‌వై, జేఎస్ఎస్‌కే, పథకాలు క్రింద లబ్ధి చేకూరేలా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ఏ తల్లి, బిడ్డ కూడా రక్తహీనత వలన, సకాలంలో వైద్య సేవలు అందక మరణించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బంది పైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పెంచలయ్య హెచ్చరించారు. ఈ కమిటీ సమీక్ష సమావేశంలో డీఎల్ఏటీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, ప్రొఫెసర్(గైనిక్) జీజీహెచ్ డాక్టర్ ఇందిర, డీఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి, పీఓ డాక్టర్ పీఎల్ దయాకర్, జీజీహెచ్ పిడియట్రిషన్ డాక్టర్ చిరంజీవి, జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సింధు, డెమో కె.కనకరత్నం, డీపీహెచ్ఎన్ఓ జి.మంజుల, ఎస్ఓ సహన, ఏఎస్ఓ రమేష్, సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుఫాన్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే



**కోవూరు నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** వాతావరణ శాఖ హెచ్చరికల నేప థ్యంలో కృష్ణపట్నం ఓడరేవులు 6 నెంబర్ ప్రమాద సూచిక మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు రెవెన్యూ వ్యవసాయం ఇరిగేషన్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలిలోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అవసరమైతే టీడీపీ నాయకులు సహాయక కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలి, ఫెంగల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు ప్రజలుకు అందుబాటులో ఉండాలని సూచించారు కృష్ణపట్నం ఓడరేవులు 6 నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ఇందుకూరుపేట పిడవులూరు మండలాలలోని మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని కోరారు. రైతు సోదరులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని విజ్ఞప్తిచేశారు. రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ లోతట్టు ప్రాంతాలలోని చెరువులు ప్రధాన కెనాల్స్ పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికా రులందరూ మండల సహాయక కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అవసరమైతే సహాయక కార్యక్రమాలలో పాల్గొనేందుకు స్థానిక తెలుగుదేశం నాయకులు సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కోరారు.

## తుఫాన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి : తహశీల్దార్



**కొడవలూరు(విడవలూరు),నవంబర్ 30,ప్రభాతవార్త** మండలంలో తుఫాను పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని వీఆర్వోలకు తహశీల్దార్ కే.స్ఫూర్తి రెడ్డి సమావేశం ఏర్పాటు చేసి సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడినఅల్పపీడనం తీరం దాటే తరుణంలోభారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం దని 6నెంబర్ హెచ్చరికలు వాతావరణ శాఖ తెలపడం జరిగింది. మండలంలో ఎక్కడైనా వర్షం కారణంగా సమస్యలు ఉన్నట్లయితే ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటు తెలియపరచాలన్నారు.

## ఆకట్టుకున్న దీపాల ప్రదర్శన



**కోవూరు నవంబర్ 30 ప్రభాతవార్త** రైల్వేరోడ్డు ప్రాంతంలో వెలసి యున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో శనివారం కార్తీకశనివారం పర్వ దినం సందర్భంగా అమ్మవారికి ఆలయంలో ప్రధానార్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ప్రత్యేకంగా అరుణాచలం కొండ,మహాదేవుని కార్తీక దీపాలతో ప్రత్యేకంగా అలకంరించారు. ఈకృతిప్రతి ఒక్కర్ని ఎంతగానో ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగాపరిటాల మురళీ కుటుంబసభ్యులు,సుమన్‌హార్డ్‌వేర్ పెయింట్స్ కుటుంబసభ్యులు వ్యవహారించారు ఆలయ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.రమేష్‌బాబు,కోశాధికారి ఎం రమేష్‌బాబు, ఉపాధ్యాక్షులు వెంకటసుబ్బయ్య, భక్తులు ఉన్నారు.